1st Year Happy Work Anniversary.

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 217 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 04 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 217 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 04 July 2025 PAGES : 8 PRICE : 3/-








## సింగయ్య భార్యను బెదిరించి రాజకీయం చేయాలని చూస్తారా?



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 03)
తప్పుడు ప్రచారాలు తాత్కాలికం.. చేసిన పనులు శాశ్వతమని సీఎం చంద్రబాబు అన్నారు. కుప్పంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "తప్పుడు ప్రచారాలతో ఎప్పుడూ రాజకీయాలు చేయలేదు. కారు కింద పడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేసి వెళ్తారా? కంపచెట్లలో పడేసి వెళ్లారంటే మానవత్వం ఉందా? అని ప్రశ్నిస్తున్నా. కనీస బాధ్యత, సామాజిక స్పృహ -మిగతా 2లో

## శాంతియుత ప్రపంచమే భారత్ ఆకాంక్ష: మోదీ

### ప్రధాని వారం రోజుల విదేశీ పర్యటన ప్రారంభం
### ఘనా రాజధాని అక్రాలో ఘన స్వాగతం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 03)
బ్రెజిల్‌లో ఈ నెల 6, 7 తేదీల్లో జరగనున్న 17వ 'బ్రిక్స్' శిఖరాగ్ర సదస్సుపై భారత ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతియుతమైన బహుళ ధ్రువ ప్రపంచాన్ని భారత్ ఆకాంక్షిస్తోందని ఆయన స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యానికి కట్టుబడి ఉంటామన్నారు. వ్యవస్థాపక దేశం హోదాలో ఆ కూటమి బలోపేతానికి అన్ని చర్యలను చేపడతామని మోదీ వెల్లడించారు. ఈ సదస్సు సందర్భంగా -మిగతా 2లో

## 'మనబడికి మహా న్యూస్'... ఛానల్‌ను మెచ్చుకున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

### ప్రభుత్వ పాఠశాలల్లోని సంస్కరణలను చూపించడంపై హర్షం వ్యక్తం
### సోషల్ మీడియా వేదికగా మహా న్యూస్ ఛానల్‌కు అభినందనలు
### ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకొస్తామని వెల్లడి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 03)
రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన సంస్కరణలు, వాటి ద్వారా వస్తున్న సానుకూల ఫలితాలపై 'మనబడికి మహా న్యూస్' పేరిట ప్రత్యేక కథనాలను ప్రసారం చేస్తున్న 'మహా న్యూస్' ఛానల్‌ను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మేము చేపట్టిన సంస్కరణలు, వాటి ఫలితాలు "మనబడికి మహా న్యూస్" పేరుతో ప్రసారం చేస్తున్న మహా న్యూస్‌కు అభినందనలు. దేశంలోనే సమున్నతంగా నిలిచేలా కూటమి ప్రభుత్వం ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకొచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల నుంచి ఒకేసారి మహా న్యూస్ చేస్తున్న ఈ ప్రసారాలు ప్రభుత్వ విద్యా వికాసానికి ఎంతో దోహదం చేస్తాయి. తొలిసారిగా ప్రభుత్వ విద్యాలయాల్లో జరిగిన మంచి గురించి నాన్ స్టాప్ కథనాలు చేస్తున్న మహా న్యూస్ యాజమాన్యానికి, జర్నలిస్టులకు, సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అంటూ ట్వీట్ చేశారు.

## తితిదేను అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తించాలి

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 03)
తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తించాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కోరారు. బుధవారం విజయవాడలో నిర్వహించిన జాతీయ హిందూ ధార్మిక సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఇటీవల నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ద్వారా భారతీయ ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి చాటిచెప్పిందన్నారు. సాధు పరిషత్ గౌరవాధ్యక్షుడు అల్లూరి నారాయణరావు మాట్లాడుతూ.. దేవాలయాలపై ఇచ్చిన వివాదాస్పద జీవోను రద్దు చేయాలని, తిరుపతిని ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రకటించి మద్య, మాంస రహితంగా తీర్చిదిద్దాలని కోరారు.

**సమావేశంలో చేసిన తీర్మానాలు**
'గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి. అయోధ్య, కాశీ యాత్రలకు వెళ్లే భక్తులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలి. ప్రతి ఆలయ అర్చకుడికి గౌరవ వేతనం రూ.10 వేలు ఇవ్వాలి. ప్రతి గ్రామంలోని దేవాలయాల -మిగతా 2లో

# జగన్ ఇలాకాలోనే దొంగ పింఛన్లు అధికం

### పులివెందులలో 7,487 దివ్యాంగుల పింఛన్లలో 1,708 బోగస్‌వే
### తర్వాతి స్థానాల్లో ధర్మవరం, చంద్రగిరి, మచిలీపట్నం
### వైకాపా హయాంలో విచ్చలవిడిగా అనర్హులకు మంజూరు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 03)
దివ్యాంగుల పింఛనుదార్లలో అనర్హులు కుప్పలుతెప్పలుగా బయటపడుతున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అనర్హులకు పింఛన్లు మంజూరైనట్లు బట్టబయలవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 7.86 లక్షల మంది దివ్యాంగుల కేటగిరీ పింఛన్లు పొందుతున్నారు. 175 నియోజకవర్గాల్లోనూ ఇప్పటివరకు 4.76 లక్షల పింఛన్లను అధికారులు తనిఖీ చేయగా దాదాపు లక్షమంది అనర్హులని తేలింది. జగన్ నియోజకవర్గం పులివెందులలో బోగస్ పింఛన్లు ఎక్కువగా మంజూరైనట్లు బయటపడింది. బోగస్ దివ్యాంగ పింఛన్లు 100లోపు ఉన్న నియోజకవర్గాలు 9 అని వెల్లడైంది. కాకినాడ సిటీ పరిధిలో అత్యల్పంగా 19 బోగస్ పింఛన్లు ఉన్నట్లు గుర్తించారు. విశాఖ దక్షిణంలో 39, తాడికొండలో 55, విశాఖ ఉత్తరంలో 57, నిడదవోలులో 58, విశాఖ తూర్పులో 71, అద్దంకిలో 78, విజయవాడ పశ్చిమలో 83, విజయవాడ సెంట్రల్‌లో 88 మంది అనర్హులు పింఛన్లు పొందుతున్నట్లు బయటపడింది. 1,000 నుంచి 1,300 వరకు బోగస్ పింఛన్లున్న నియోజకవర్గాలు 13 అని తేలింది. 88 నియోజకవర్గాల్లో 500 నుంచి 970 మంది వరకు అనర్హులకు పింఛన్లు మంజూరయ్యాయి. మిగతా 59 స్థానాల్లో 100 నుంచి 500 మధ్యలో బోగస్ పింఛన్లున్నట్లు బయటపడింది.

**లోపం లేకున్నా...** అంధత్వం, రేచీకటి, వినికిడి లోపం, కాళ్లు, చేతులు వంకర లేకున్నా ఉన్నట్లు చూపి దొంగ పింఛన్లు మంజూరు చేశారు. తప్పుడు సదరం ధ్రువీకరణ పత్రాలు తీసుకుని పింఛన్లు పొందుతున్న వారు 50,540 మంది ఉన్నారు. -మిగతా 2లో

## భారత్‌కు డేంజర్ బెల్స్..అమెరికాతో జాగ్రత్త జీటీఆర్ఐ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 03)
భారత్ వాణిజ్య లక్ష్యాలకు వియత్నాంతో అమెరికా చేసుకొన్న ఒప్పందం ఓ హెచ్చరికగా మారింది. తాజాగా వియత్నాంతో వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దీంతో ఆసియా నుంచి ఎగుమతులు చేసే దేశాల్లో కొంత ఆందోళన మొదలైంది. భారత ఎగుమతిదారులు జాగ్రత్తగా ఉండాలని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ ఓ రిపోర్టును



ప్రచురించింది. తాజాగా వాషింగ్టన్-హనోయ్‌ల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం టారిఫ్‌లు గణనీయంగా తగ్గనున్నాయి. వియత్నాం నుంచి ఎగుమతి అయ్యే అన్నిరకాల వస్తువులపై అమెరికాలో 20శాతం టారిఫ్ విధించనున్నారు. దీంతో అది చేసే 135 బిలియన్ డాలర్ల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. వాస్తవానికి హనోయ్ వాణిజ్యంలో భారత్‌కు పోటీదారే అయినా.. ప్రాంతీయంగా విలువ జోడింపు రంగంలో మంచి భాగస్వాములు. తాజా ఒప్పందం భారత్ విషయంలో ప్రమాద ఘంటికలు మోగించడంతోపాటు.. వ్యూహాత్మక ప్రభావం చూపనుందని జీటీఆర్ఐ పేర్కొంది.

**హనోయ్‌కు చేదు గుళిక..**
తాజా అగ్రిమెంట్‌తో వియత్నాంతో ఇప్పటికే ఉన్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని (బీటీఏ) అమెరికా భర్తీ చేయనుంది. పాత ఒప్పందం ప్రకారం ఆ దేశ సరకులపై ప్రిఫరెన్షియల్ యాక్సెస్ కింద అగ్రరాజ్యంలో కేవలం 2 నుంచి 10 శాతం మధ్య టారిఫ్‌లే విధించేవారు. వీటిల్లో ముఖ్యంగా వస్త్రాలు, ఫుట్‌వేర్, సీఫుడ్, ఫర్నీచర్ వంటివి ఉండేవి. పాత బీటీఏ ప్రకారం వియత్నాం ఎగుమతులు 800 మిలియన్ డాలర్ల నుంచి 135 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇప్పుడు తాజా ఒప్పందం -మిగతా 2లో

## విశాఖ మాస్టర్ ప్లాన్‌లో ప్రజలు భాగస్వాములు కావాలి: వీఎంఆర్డీఏ ఛైర్మన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 03)
విశాఖ 2041 మాస్టర్ ప్లాన్ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ పిలుపునిచ్చారు. సీఎం ఆదేశాలతో పారదర్శకంగా మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. విశాఖలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్‌లో, నేరుగా ప్రజలు సలహాలు, సూచనలు ఇవ్వొచ్చని ప్రణవ్‌గోపాల్ తెలిపారు. ఇప్పటికే 2వేల ఫిర్యాదులందాయని.. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటున్నామని చెప్పారు.





## పెండింగ్ ప్రాజెక్టులను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నాం: మంత్రి నిమ్మల

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 03)
సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఉత్తరాంధ్ర ప్రజలకు సాగు, తాగు నీరందించే లక్ష్యంతో పెండింగ్ ప్రాజెక్టులను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, -మిగతా 2లో

## కరేడు భూముల జోలికొస్తే చూస్తూ ఊరుకోం

### నెల్లూరు జిల్లా కరేడు రైతుల ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు
### ఇండోసోల్ సోలార్ ప్లాంట్ కోసం భూసేకరణపై పీసీసీ చీఫ్ షర్మిల ఆగ్రహం
### గ్రామ సభలు లేకుండా నోటిఫికేషన్ ఇవ్వడం నియంతృత్వ పోకడ అని విమర్శ
### మూడు పంటలు పండే భూములను లాక్కోవద్దని ప్రభుత్వానికి డిమాండ్
### భూసేకరణ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని షర్మిల హెచ్చరిక




(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 03)
నెల్లూరు జిల్లా కరేడులో ఇండోసోల్ కంపెనీ సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పచ్చని పొలాలను నాశనం చేసి పరిశ్రమలు పెట్టాలనుకోవడం దారుణమని, కరేడు రైతుల భూముల జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ కంపెనీకి అనుమతులు ఇస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా ఊరినే ఖాళీ చేయించేలా భూములు కేటాయించాలని చూడటం అన్యాయమని పేర్కొన్నారు. ఈ మేరకు కరేడు రైతులు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

"కరేడు రైతులది బతుకు పోరాటం. ఊరిని చంపి పరిశ్రమ పెడతాం అంటే చూస్తూ ఊరుకునేది లేదు. కరేడు భూములు జోలికొస్తే రైతుల పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం. పచ్చటి పొలాల్లో ప్రజా అభిప్రాయం సేకరించకుండా భూ సేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గం. ఇది కూటమి ప్రభుత్వ నియంత పోకడకు నిదర్శనం. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండోసోల్ సోలార్ కంపెనీకి 8,458 ఎకరాలు దారాదత్తం చేస్తామనడం ద్రోహం. -మిగతా 2లో

## దలైలామా వారసుడి నిర్ణయం ఆయన చేతుల్లోనే ఉంది: భారత్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 03)
టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపికకు కచ్చితంగా తమ ఆమోదముద్ర కావాలంటూ చైనా చేసిన డిమాండ్‌ను భారత్ తోసిపుచ్చింది. 15వ దలైలామాను ఎన్నుకునే అధికారం పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుందని, ఆ అధికారం ఇంకెవరికీ లేదని స్పష్టంచేసింది. కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ఈమేరకు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 'దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం, అందులో జోక్యం చేసుకొనే హక్కు ఎవరికీ లేదు. ఆ నిర్ణయం పూర్తిగా ఆయన చేతుల్లోనో లేదా ఆ సంస్థ మాత్రమే చేస్తుంది. దలైలామా స్థానం టిబెటన్లకు మాత్రమే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులందరికీ ఎంతో ముఖ్యమైనది' అని రిజిజు పేర్కొన్నారు. దలైలామా 90వ పుట్టిన రోజు కార్యక్రమాలు బుధవారం హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాల సుగ్లాగ్‌ఖాంగ్ ఆలయంలో ప్రారంభమయ్యాయి. దీనికి భారత్ తరఫున రిజిజు, జనతాదళ్ (యునైటెడ్) నాయకుడు లల్లన్ సింగ్‌లు హాజరుకానున్నారు. తన వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని బుధవారం దలైలామా సోషల్ మీడియాలో పోస్టు ద్వారా తెలిపారు. భవిష్యత్తు గురువును గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టు మాత్రమే గుర్తిస్తుందని, మరెవరికీ ఈ విషయంలో జోక్యం చేసుకునే అధికారం లేదని పరోక్షంగా చైనాకు తేల్చి చెప్పారు. ఈ ప్రకటన చేసిన కొన్ని గంటల్లోనే చైనా దీనిపై స్పందించింది. తర్వాత దలైలామా ఎంపికకు తమ ఆమోదముద్ర ఉండాల్సిందేనని డిమాండ్ చేసింది. వారసుడి గుర్తింపు కార్యక్రమాన్ని చైనా విధానాలను అనుసరించి నిర్వహించాలని పేర్కొంది. 1950లో టిబెట్‌ను చైనా ఆక్రమించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత నుంచి భారత్‌లోని ధర్మశాలలో దలైలామా ఆశ్రయం పొందుతున్నారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ చెప్పుచేతల్లో ఉండే దలైలామాను వారసుడిగా ఎంపిక చేయాలని బీజింగ్ ఎప్పటినుంచో ప్రయత్నిస్తుంది. చైనా ఎత్తుగడలను గమనించిన దలైలామా వారసుడిని ఎంపిక చేసే ప్రక్రియ తమదేనని తేల్చిచెప్పారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు   తెలుగు దినపత్రిక
ప్రకాశం

# మీడియా సంస్థల పై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన ఇద్దరికి 14 రోజుల రిమాండ్

## చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించినా, సహకరించినా జైలుకే
## ఎస్ఐ నరసింహారావు




**(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 4)**

మండల కేంద్రంలోని అరాఫత్ నగర్ కు చెందిన ఓ మహిళ మీడియా సంస్థల పై అందులో పని చేస్తున్న రిపోర్టర్ల పై దుష్ప్రచారం చేస్తూ వ్యక్తిగతంగా దూషిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి వేధిస్తున్న షేక్ సమీరా అలియాస్ రిజ్వానతో పాటు గుంటూరు జిల్లా చేబ్రోలు చెందిన సూర్య దుర్గాప్రసాద్‌ను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులను పోలీసులు గిద్దలూరు కోర్టులో హాజరుపరచగా విచారించిన జడ్జి నిందితులిద్దరికీ 14 రోజులు రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చారని కంభం ఎస్ఐ నరసింహారావు మీడియాకు వివరించారు. పేరు మార్చుకుని వివిధ ప్రాంతాలలో తెలంగాణ రాష్ట్రమని చెప్పుకుంటూ తిరుగుతున్న సమీరా అలియాస్ రిజ్వాన స్వస్థలం కొమరోలు మండలమని పోలీసులు విచారణలో గుర్తించారు. సూర్య దుర్గాప్రసాద్ అనే వ్యక్తి చేబ్రోలు మండలంలో దొంగ బంగారం విక్రయించి అక్కడ స్థానికులకు రూ.30 లక్షలకు పైగా టోకరా వేశాడు. ఈ నేరంలో అతని తమ్ముడు, తండ్రి కూడా పాలుపంచుకున్నారని, అక్కడి పోలీసులు అప్పట్లో వీరిని

4

# 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరానే ప్రభుత్వ లక్ష్యం

**ప్రతి నియోజకవర్గానికి**
**10 వేల సూర్యఘర్ యూనిట్లు మంజూరు**
**ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కోసం రూ.2.60 లక్షల వ్యయం**
**తన తొలి సంతకం 45 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు పైనే**
**మరో 25 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు**
**ఏలూరులో 33/11 కేవీ సబ్ స్టేషన్ భూమిపూజలో**
**మంత్రి గొట్టిపాటి రవికుమార్**



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 3)**

24 గంటల నాణ్యమైన విద్యుత్ ను నిరంతరాయంగా అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మండలంలోని ఏలూరు గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కు గురువారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ లో ఓల్టేజ్ సమస్యలను నివారించేందుకు జిల్లా వ్యాప్తంగా సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ప్రజలతో పాటు రైతులకు, పారిశ్రామిక, వ్యాపార అవసరాలకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని తెలిపారు. ఇందుకుగాను ప్రకాశం జిల్లాలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత 6 కొత్త సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నాట్లు మంత్రి వివరించారు. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను ప్రజలతో పాటు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. రూ.3.90 కోట్లతో నిర్మిస్తున్న సబ్ స్టేషన్ తో చుట్టుపక్కల ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు. పీఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులకు పగటి పూటే 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ను సరఫరా చేస్తామన్నారు. గతంలో లాగా రైతులు అర్ధరాత్రి సమయాల్లోనూ, తెల్లవారు జామున పొలాలకు వెళ్లి విద్యుత్ వినియోగించేకునే అవసరం ఇకపై ఉండదని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు సుమారు 70 వేల వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చామని తెలిపిన ఆయన ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కోసం మూడు స్తంభాలు, ఒక ట్రాన్స్ ఫార్మర్, కండక్టర్ తో కలిపి రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.2.60 లక్షల ఖర్చు చేస్తుందని చెప్పారు.

**ప్రతీ ఇళ్లుసూర్యఘర్ కావాలి....** పునరుత్పాదక విద్యుత్ వినియోగంలో అందరినీ భాగస్వాములను చేసేందుకు కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలను రాష్ట్ర ప్రజలందరూ వినియోగించుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలోనూ 10,000 సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 1కేడబ్ల్యు, 2కేడబ్ల్యు, 3కేడబ్ల్యు కెపాసిటీ కలిగిన సూర్యఘర్ పథకం ద్వారా ఒక్కో కిలో వాట్ కు రూ.30 వేలు సబ్సిడీ పొందవచ్చని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు.. (తరువాయి 4లో...)

# షణ్ముఖ వెలుగు కథనంపై స్పందించిన అధికారులు, దళిత నేతలు

**ఎంఎస్‌పిఎస్ ఫిర్యాదుతో**
**ఎక్సైజ్ ఎస్ఐ సైమన్ సస్పెండ్**
**ఉత్తర్వులు జారీ చేసిన గుంటూరు డిసి**
**సైమన్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**
**లేకుంటే ఆందోళన బాట పడతాం**
**దళిత నేతలు నీలం నాగేంద్రం, సుజన్ మాదిగ**





వెలుగు
దళిత మహిళా సిఐకి ఘోర అవమానం
- ఎస్ఐ పై చర్యల కోసం ఎదురుచూపులు
- అధికార దుర్వినియోగం, కులదురాగత వ్యాఖ్యలతో నిండిన వ్యవహారం
- ఇరువురిని పిలిచి విచారిస్తున్నాం
- సిఐ పై చేసిన వ్యాఖ్యలు నిజమని తేలితే కఠిన చర్యలు
- వ్యక్తిత్వం పై మాటలు తూలితే డిపార్ట్‌మెంట్ రూల్స్ ప్రకారం చర్యలు
- షణ్ముఖ వెలుగు ప్రతినిధితో ఎక్సైజ్‌శాఖ ఈఎస్ షేక్ ఆయేషా బేగం

వాస్తవాల పై విచారణ చేస్తున్నాం
ఎక్సైజ్‌శాఖ ఈఎస్ షేక్ ఆయేషా బేగం
www.shanmukhavelugu.com

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 3)**

పొదిలి ఎక్సైజ్ స్టేషన్‌లో సిఐగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న దళిత మహిళా సిఐ పై అదే స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్ఐ సైమన్ కుల దూషణ చేయడమే గాక, అవమానకరమైన మాటలు మాట్లాడి భయపెట్టేందుకు పాల్పడిన సైమన్‌ను గుంటూరి డిప్యూటీ కమిషనర్ సస్పెండ్ చేస్తూ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం సీఐ పట్ల అమానుషంగా ప్రవర్తించిన ఎస్ఐ సైమన్ పై షణ్ముఖ వెలుగు దినపత్రికలో "దళిత మహిళ సిఐ కి ఘోర అవమానం" అనే శీర్షికతో (తరువాయి 4లో...)

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 3)**

ప్రకాశం జిల్లాలోని మార్కాపురం ప్రాంతానికి జల్ జీవన్ మిషన్ ద్వారా 1290 కోట్ల రూపాయలతో చేపట్టనున్న త్రాగునీటి పథకం శంకుస్థాపన మహోత్సవానికి శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్కాపురంనకు రానున్న నేపథ్యంలో ముందస్తుగా గురువారం రాత్రి భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, జిల్లా అధికారులు, జనసేన నాయకులు కలిసి పరిశీలించారు. ఆనంతరం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. మార్కాపురంలోని నరసింహపురం గ్రామంలో జరిగే బహిరంగ సభకు సంబంధించిన సభా వేదిక, కాన్వాయ్ రూట్, గ్రీన్ రూమ్, వీఐపీ ఎంట్రన్స్ మార్గం, పార్కింగ్ ప్రదేశాలు, చుట్టు ఉన్న ప్రాంతాలను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులు, సిబ్బందితో శ్రీ సాయి బాలాజీ హై స్కూల్ వద్ద బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధుల పై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసేంతవరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. బందోబస్తు గురించి మాట్లాడుతూ బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది



వారికి కేటాయించిన స్థలానికి, నిర్దేశించిన సమయానికి విధులకు హాజరై ఉండాలని, విఐపి రూట్ బందోబస్త్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బంది అందరూ తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా మెలగాలని సూచించారు. బయట నుండి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వరరావు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, (తరువాయి 5లో...)




# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనకు సర్వం సిద్ధం

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కందుల, జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, అధికారులు**



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 3)**

మార్కాపురంలో శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను గురువారం రోణంకి గోపాల కృష్ణ, ఎమ్మెల్యే కందుల నారా యణరెడ్డి, జిల్లా అధికారులు పరిశీలించి సభ ప్రాంగణాన్ని సర్వం సిద్ధం చేశారు. మార్కాపురం-తర్లుపాడు రహదారిలో బహిరంగ సభతోపాటు నరసింహ పురం గ్రామపరిధిలో హెలీప్యాడ్ స్థలాలను ఎంపిక చేశారు. ఈ రెండు చోట్లా ఏర్పాట్లు సత్వరమే పూర్తి చేయాలని జేసి అధికారులను ఆదేశించారు. వీరి వెంట ఉప కలెక్టర్ వెంకట త్రివి నాగ్, డీఎస్పీ నాగరాజు, జన సేన నియోజకవర్గ ఇన్చార్జి కాశీనాథ్, జిల్లా అధికారులు తదితరులున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొంటున్నారు.

**ఉప ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూలు**

నేడు ఉదయం 8.30 గంటలకు మాదాపూర్లోని తన నివాసం నుంచి బేగంపేట విమానాశ్రయానికి ఉప ముఖ్య మంత్రి చేరుకుంటారు. ఉదయం 9 గంటలకు బయలుదేరి గన్నవరం విమానాశ్రయానికి వస్తారు. 9.45 గంటలకు హెలీకాప్టర్లో బయలుదేరి 10.45 గంటలకు మార్కాపురం మండలం నరసింహాపురం గ్రామా నికి చేరుకుంటారు. 11.15 నుంచి 11.25 గంటల మధ్య జేజేఎం కింద రూ.1290 కోట్లతో చేపట్టనున్న తాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేస్తారు. 11.25 నుంచి 12.45 గంటల మధ్య బహిరంగ సభలో పాల్గొంటారు. మద్యాహ్నం 1.30 గంటలకు తిరిగి వెళతారు. వాతావరణం అనుకూలించని పక్షంలో రోడ్డు మార్గాన శంఖుస్థాపన (తరువాయి 5లో...)

# జగన్ ఇలాకాలోనే దొంగ పింఛన్లు అధికం

కంటి చూపు సరిగా లేనట్లు ధ్రువీకరణ పొందిన వారు 23,200 మంది, చెవుడు లేకపోయినా ఉన్నట్లు చూపిన 20 వేల మంది... బోగస్ పింఛన్లు తీసుకుంటున్నట్లు తేలింది.

**తనిఖీకి రాని వారికి మళ్లీ నోటీసులు :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 7.86 లక్షల మంది దివ్యాంగ కేటగిరీ పింఛనుదార్లలో 5.10 లక్షల మందికి సదరం ధ్రువీకరణపత్రాల తనిఖీకి రావాలంటూ నోటీసులు జారీచేశారు. వీరిలో 4.76 లక్షల మంది.. వైద్యుల ముందు హాజరయ్యారు. మిగిలిన వారికి మరోమారు నోటీసులు జారీ చేసి అప్పటికీ హాజరు కాకపోతే తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

# సింగయ్య భార్యను బెదిరించి రాజకీయం చేయాలని చూస్తారా?

లేకుండా ప్రవర్తిస్తారా? సింగయ్య భార్యను పిలిపించి బెదిరించి రాజకీయం చేయాలని చూస్తారా? ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారు" అని సీఎం మండిపడ్డారు.

బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని సీఎం చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు. వందేళ్ల నుంచి గోదావరిలో ఏటా సగటున 2వేల టీఎంసీల నీరు సముద్రంలోకి పోతోందని సీఎం అన్నారు. "వృథాగా సముద్రంలోకి పోయే వాటిలో 200 టీఎంసీలు వాడుకుంటే తెలుగు ప్రజలు బాగుపడతారు. నీటి సమస్య పరిష్కారమవుతుంది. ఇదే విషయాన్ని పదే పదే చెబుతున్నా.. ఎవరికీ నష్టం లేదు. తెలంగాణలో గోదావరిపై నిర్మించిన ప్రాజెక్టులను ఎప్పుడూ నేను వ్యతిరేకించలేదు. వ్యతిరేకించను కూడా.

రాయలసీమలో ఒకేసారి రూ.3,950 కోట్లు హంద్రీనీవాకు డబ్బులిచ్చాం. మైక్రో ఇరిగేషన్‌కు 90శాతం సబ్సిడీ ఇస్తున్నాం. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా చేస్తున్నాం. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు వెళ్లాం. అయితే, వాణిజ్య పంటల్లో ఒక్కోసారి తక్కువ రేట్లు కూడా వస్తాయి. అనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళ్తున్నాం. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం మాది. గత ప్రభుత్వం ఒక్క బిడ్డకే అమ్మఒడి ఇచ్చింది. ఎంత మంది పిల్లలు ఉన్నా మేము తల్లికి వందనం ఇస్తున్నాం" అని సీఎం తెలిపారు.

# శాంతియుత ప్రపంచమే భారత్ ఆకాంక్ష: మోదీ

రియో డి జనీరోలో వివిధ దేశాల ప్రభుత్వాధినేతలతో ద్వైపాక్షిక అంశాలపై చర్చిస్తానన్నారు. బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డసిల్వాతో జరిగే

## మొదటిపేజీ తరువాయి

సమావేశంలో వర్ధమాన దేశాల బలోపేతంపై ముఖ్య చర్చ జరుగుతుందన్నారు. ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన కోసం బుధవారం ఉదయం దిల్లీ నుంచి బయల్దేరారు. తొలుత ఘనా రాజధాని అక్రా చేరుకున్న భారత ప్రధానికి అరుదైన స్వాగతం లభించింది. ఘనా అధ్యక్షుడు జాన్ ద్రమానీ మహమ స్వయంగా విమానాశ్రయానికి వచ్చి మోదీని ఆత్మీయంగా స్వాగతించడం విశేషం. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సందర్శించడం ఇదే ప్రథమం. ఘనా అధ్యక్షుడు జాన్ ద్రమానీ మహమతో ప్రధాని భేటీ అనంతరం రెండు దేశాల మధ్య నాలుగు ఒప్పందాలు కుదిరాయి. ఉభయ దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని విస్తృత స్థాయి భాగస్వామ్యంగా మార్చాలని నిర్ణయించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. మోదీ ఇక్కడి నుంచి గురువారం ట్రినిడాడ్ అండ్ టొబాగోకు వెళ్తారు. ఆ తర్వాత అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లోనూ పర్యటించనున్నారు.

# తితిదేను అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తించాలి

భూముల్లో గోశాలలు నిర్వహించాలి. ప్రతి జిల్లాలో తితిదే ఆధ్వర్యంలో నూతన విద్యాలయాలు ఏర్పాటు చేయాలి' అని కోరుతూ తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సాధు పరిషత్ రాష్ట్ర అధికార ప్రతినిధి తురగా శ్రీరామ్, గాయకుడు గజల్ శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రవి, పెద్ద సంఖ్యలో సాధువులు పాల్గొన్నారు.

# భారత్‌కు డేంజర్ బెల్స్.. అమెరికాతో జాగ్రత్త జీటీఆర్ఐ

ప్రకారం పన్ను రేట్లు పెరగడంతో గతంలో వలే ఎగుమతులు ఉండకపోవచ్చు. అంతేకాదు.. చైనా వంటి దేశాల్లో తయారై వియత్నాం మార్గంగా వచ్చే సరకులపై ఏకంగా 40శాతం పన్ను వసూలుచేయాలని తాజా డీల్‌లో నిర్ణయించారు. ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో గతంలో వియత్నాంను చైనా కాలనీగా అభివర్ణించిన విషయం తెలిసిందే. ఇక తాజాగా ఒప్పందం కుదిరినట్లు వియత్నాం వెల్లడించింది కానీ.. తుది నిబంధనలు మాత్రం పేర్కొనలేదు.

భారత్‌కు అప్రమత్తత అవసరం..

ఇక అమెరికాతో వాణిజ్య చర్చలు జరుగుతున్న ఈ సమయం భారత్‌కు అత్యంత కీలకమైంది. న్యూదిల్లీ తరఫున వీటిల్లో పాల్గొంటున్నవారు అప్రమత్తంగా వ్యవహరించి వియత్నాం ఒప్పందం నుంచి నేర్చుకోవాలని జీటీఆర్ఐ వెల్లడించింది. ముఖ్యంగా ఇప్పటివరకు లభించే టారిఫ్ రాయితీలు హఠాత్తుగా తొలగిపోవడం, సరకుల రవాణాపై అస్పష్టమైన నిబంధనలు, అన్నింటిపైనా ఒకే రేటుతో పన్ను విధింపు వంటివి దీర్ఘకాలిక వాణిజ్య స్థిరత్వాన్ని దెబ్బతీస్తాయి. వియత్నాం ఒప్పందంలోని లోటుపాట్లను భారత్ వాణిజ్య వ్యూహకర్తలు పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని జీటీఆర్ఐ సూచించింది.

# పెండింగ్ ప్రాజెక్టులను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నాం మంత్రి నిమ్మల

ఈఎన్సీ నరసింహామూర్తి, ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత ఐదేళ్లు ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదని మంత్రి నిమ్మల ఆరోపించారు. 90శాతం పనులు పూర్తయిన వంశధార స్టేజ్-2, ఫేజ్-2, తోటపల్లి బ్యారేజి పనులను గత ప్రభుత్వం గాలికొదిలేసిందని మండిపడ్డారు. వంశధార-నాగావళి, నాగావళి-చంపావతి అనుసంధానం బ్యాలెన్స్ పనులపై సమీక్షించారు. హీరమండలం లిఫ్ట్, మద్దువలస స్టేజ్-2, జంజ్యావతి రిజర్వాయర్ పనుల వేగవంతంపై చర్చించారు. జైకా నిధులతో నత్తనడకన సాగుతూ నిలిచిపోయిన ఆంధ్ర రిజర్వాయర్, రైవాడ, పెద్దంకలం, పెద్దగడ్డ, వట్టిగెడ్డ పూర్తిచేయడానికి ఉన్న అవాంతరాలపై సమీక్షలో చర్చించారు.

# కరేడు భూముల జోలికొస్తే చూస్తూ ఊరుకోం

గత వైసీపీ ప్రభుత్వం షిరిడీ సాయి అనుబంధ కంపెనీకి అనుమతులు ఇస్తే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం భూ సేకరణకు కనీసం గ్రామ సభలు పెట్టలేదు. మూడు పంటలు పండే పచ్చటి పొలాల్లో పరిశ్రమ వద్దంటున్న రైతుల గోడు వినలేదు. ఇండోసోల్ కంపెనీకి అదనంగా భూములు కేటాయించి, ఊరినే ఖాళీ చేయించాలని చూస్తున్నారు. శాంతియుత ఉద్యమం చేసే కరేడు గ్రామ ప్రజలను నిర్బంధించడాన్ని, అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.

కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. వెంటనే భూసేకరణకు ఇచ్చిన నోటిఫిషన్ ను రద్దు చేయండి. సోలార్ ప్లాంట్ ఏర్పాటుపై కరేడు గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తీసుకోండి. గ్రామ సభలు నిర్వహించండి. రైతుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించండి. పరిశ్రమల ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు... అలా అని రైతుల శవాల మీద అక్రమంగా భూసేకరణ చేయాలని చూస్తే మాత్రం సహించేది లేదు" అంటూ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# షణ్ముఖ వెలుగు కథనంపై స్పందించిన అధికారులు, దళిత నేతలు

కథనం ప్రచురితమైంది. ఈ కథనంపై ఎక్సైజ్ శాఖ ఈఎస్, దళిత నేతలు తీవ్రంగా స్పందించారు. జిల్లా ఈఎస్ ఆయేషా బేగంకు సైమన్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, శాఖపరమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఈసీ ఎస్ ఆయేషా బేగం కు మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేందర్ లు సంయుక్తంగా వినతి పత్రం అందజేశారు. ఈ సమాచారాన్ని ఈసీ గుంటూరు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఇరువురు అధికారులను నియమించి సైమన్ పై పూర్తిస్థాయి విచారణ చేసి బుధవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న మహిళా అధికారులకు రక్షణ కల్పించాలని కోరిన ఎంఎస్‌పిఎస్, దళిత హక్కుల పోరాట సంఘాల వినతి పై తక్షణమే స్పందించిన ఎక్సైజ్ అధికారులు సైమన్‌ను సస్పెండ్ చేయడం పట్ల ఆ శాఖ అధికారులకు కొమ్ము సుజన్ మాదిగ, నీలం నాగేంద్రంలు అభినందనలు తెలియజేశారు

**సైమన్ పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

దళిత మహిళ సిఐ పట్ల అసభ్య ప్రవర్తన, కుల దూషణకు పాల్పడిన సైమన్ ను సస్పెండ్ చేయడంతో పాటు అతని పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేందర్‌లు సంయుక్తంగా డిమాండ్ చేశారు. దళిత గిరిజనుల అధికారుల పట్ల తప్పు చేసిన వారి పై తక్షణమే స్పందించటంతో పాటు వారి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తే మరొకసారి ఇటువంటి తప్పులు జరగకుండా ఉంటాయని వారు పేర్కొన్నారు. లేకుంటే ఆందోళన బాట పడతామని వారు తెలిపారు.

# మీడియా సంస్థల పై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన ఇద్దరికి 14 రోజుల రిమాండ్

అరెస్టు చేసి రిమాండ్ కు పంపారని తెలిపారు. చేసిన నేరం బయటపడుతుందని తాను అనాధని అని చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెడుతూ తిరుగుతున్నాడన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగతంగా మీడియా సంస్థలను దూషించేందుకు సూర్య దుర్గాప్రసాద్ కూడా నిందితురాలికి సహకరించాడని ఎస్ఐ తెలిపారు. ఏదైనా సమస్యలు ఉంటే కూర్చుని పరిష్కరించుకోవాలే కాని ఇలా ఆడవాళ్ళ ఫోటోలు పెట్టి దూషించడం నేరమన్నారు. నేరం రుజువు అయితే జైలు శిక్ష తప్పదని, ఇలాంటి విషయాలలో సహకారం అందించడం కూడా నేరమని ఎస్ఐ తెలిపారు.

# 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరానే ప్రభుత్వ లక్ష్యం



సూర్య ఘర్ ద్వారా పూర్తి ఉచితంగా సొలరైజేషన్ చేసుకోవచ్చని తెలిపారు. బీసీలకు అయితే కేంద్రం ఇచ్చే సబ్సిడీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.20,000 సబ్సిడీ అందిస్తుందని మంత్రి వివరించారు. సోలార్ వినియోగం పెరిగితే విద్యుత్ ఛార్జీలు కూడా తగ్గి ప్రజలపై భారం తగ్గుతుందన్నారు.

**వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించింది**

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి :** గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. అయినా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి పదవులు వేల రూపాయలు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు రూ.4,000లు, దివ్యాంగులకు రూ.6,000లు, కిడ్నీ, కాలేయం, తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి రూ.15 వేలుగా మొత్తంగా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. తమ ఎలక్షన్ల హామీ అయినటువంటి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని అన్నారు. యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పోలీస్ శాఖలు నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు. గత వైసిపి పాలకులు పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, ఇంకా రూ.4,000 కోట్లు ఖర్చు చేస్తేనే ఆ ప్రాజెక్టు పూర్తి అవుతుందని త్వరలోనే ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తామని అన్నారు. త్వరలోనే ప్రత్యేక మార్కాపురం జిల్లా సకారం చేస్తామని అన్నారు.



టిడిపి శ్రేణులు వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తీపి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల, పట్టణ టీడీపీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణ బాబు, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, పొదిలి ప్రతిపాది ఏఎంసి ఛైర్మన్ సయ్యద్ ఇమాంసా, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ శివాలయం కమిటీ అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు ఏ అంజిరెడ్డి, తానికొండ వెంకట్రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, స్థానిక నాయకులు పొడుగు వెంకటరెడ్డి, సిహెచ్ శ్రీను, సుబ్బారెడ్డి, కోటేశ్వరరావు, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనకు సర్వం సిద్ధం



కొండపి నియోజకవర్గం మర్రిపూడి మండలంలోని ఆరు గ్రామాలు, నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గంలోని మండలా లకు తాగునీటి సరఫరా చేస్తారు. రెండో విడతగా గిద్దలూరు నియో జకవర్గంలో ఉన్న మండలాలు, మూడో విడతగా యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాల్లోని మండలాలకు నీటి సరఫరా జరగనుంది. మొత్తం ఆరు నియోజకవర్గాల్లోని









కార్యక్రమానికి చేరుకునేందుకు కూడా అధికారులు రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు. మూడ విడతలుగా ఆరు నియోజకవర్గాలకు నీటి సరఫరా

జలజీవన్ మిషన్ పథకం ద్వారా మూడు విడతలుగా ఆరు నియోజ వర్గాలకు తాగునీటి సర ఫరా జరగనుంది. తొలి విడతగా మార్కాపురం, కనిగిరి నియోజకవ ర్గాలతోపాటు

31 మండలాల్లోని 1,387 గ్రామాలకు నీటి సరఫరా చేపట్టనున్నారు. ప్రస్తుతం రూ.1,290 కోట్లతో చేపట్టే పనులను సుధాకర ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేటు లిమిటెడ్, ఏఎంఆర్ ఇండియా లిమిటెడ్ కంపెనీలు సంయుక్త భాగస్వామ్యంతో దక్కించు కున్నట్లు ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్ తెలిపారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ రమణ కుమార్, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, మార్కాపురం సిఐ సుబ్బారావు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేసిన టీడీపీ నేతలు

**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జులై 3)**

సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమంలో భాగంగా కొనకనమిట్ల మండలం పెదారికట్ల గ్రామంలో గురువారం ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మండల టిడిపి నేతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడిచిన ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, చేసిన సంక్షేమంతో పాటు రాబోయే రోజుల్లో ఏ సమస్యలున్నా తమకు తెలియజేయాలని, వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రజలకు ఏడాది పాలనలో చేసిన కార్యక్రమాల వివరాలను పొందుపరిచిన కరపత్రాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్ (బూన్), క్లస్టర్ ఇంచార్జ్ ముప్వ కాటంరాజు, ఇతర నాయకులు, కార్యకర్తలు అందజేశారు.







# రెడ్ క్రాస్‌ను బలపరుద్దాం దాని సేవలను ఉపయోగించుకుందాం

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 3)**

రెడ్ క్రాస్‌ను బలపరుద్దాం దాని సేవలను ఆపదలో ఉన్న ప్రజలకు అందిద్దాం అని కర్లపాలెం తహసీల్దార్ షాకీర్ పాషా అన్నారు. కర్లపాలెం లో నూతనంగా తాసిల్దార్ గా పదవిని చేపట్టిన సందర్భంగా కర్లపాలెం రెడ్ క్రాస్ యూనిట్ మర్యాదపూర్వకంగా కలిసి మండల రెడ్ క్రాస్ సేవలను పోలీసు రావు వివరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు రెడ్ క్రాస్ కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు ఎం పరమానంద కుమార్, పి. ధనుంజయరావు, ఏకశిరి నరసింహారావు బి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# నడిగడ్డ గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జులై 3)**

మండలంలోని నడిగడ్డ గ్రామంలో సుపరిపాలనకు తొలి ఏడాది సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి పాల్గొన్నారు. సుపరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయానిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు... కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# 37వ డివిజన్లో సుపరిపాలనకు తొలి అడుగు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 3)**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆదేశాలను సారం, ఒంగోలు నగరంలోని 37వ డివిజన్లో రెవెన్యూ కాలనీ,సుజాతనగర్ 10వ లైన్, గాంధీనగర్ ఐదో లైన్లలో సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. డివిజన్ ప్రెసిడెంట్ మేడికొండ మోహన్, డివిజన్ అబ్జర్వర్ గుమ్మళ సుబ్బారావు, డివిజన్ సెక్రెటరీ ఆర్ఎంపి శ్రీను, యూనిట్ ఇన్చార్జిలు బెజవాడ మురలీకృష్ణ, వద్దినేని కోటి నారాయణ, బూత్ ఇంచార్జిలు కందుల శశికాంత్, మున్నంగి సురేంద్ర బాబు, పోటు పద్మావతి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి, పగలు మట్టిని తరలిస్తున్నారు



**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 4)**

కొండపి చెరువులో జేసీబీల సాయంతో ఎటువంటి పర్మిషన్ లేకుండా రాత్రి పగలు, అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని సమాచారంతో రెవెన్యూ అధికారులు చెరువులో తనిఖీలు చేయగా అక్రమంగా తరలిస్తున్న టాక్టర్లను జెసిబి డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చెరువులో ఎటువంటి పర్మిషన్‌లు లేకుండా మట్టి గనుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్ ఐ శ్రీను తెలిపారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి గొట్టిపాటి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు



**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జులై 4)**

మార్కాపురం నియోజకవర్గం పొదిలి మండల పరిధిలోని పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరారు. ఈ క్రమంలో చీమకుర్తి వద్ద ప్రమాదాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ గమనించారు. వెంటనే కాన్వాయ్‌ను ఆపి తన సిబ్బందిని సహాయంతో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

# సీఎం చంద్రబాబు నాయుడు వేసే ప్రతి అడుగు చేసే ప్రతి ఆలోచన ప్రజల కోసమే

వైసీపీ పాలనలో దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఏడాదిలోనే గాడిన పెట్టాం
అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రబాబు పాలన సాగిస్తున్నారు
రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం
జగన్ గత 5 ఏళ్ళ పాలనలో చేసిన
ఒకే ఒక్క పని ప్రజలను మోసం చేయడం
రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి









(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 3)

కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, మ్యారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వేసే ప్రతి అడుగు, చేసే ప్రతి ఆలోచన రాష్ట్ర ప్రజల కోసమేనని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నాడు ప్రకాశం జిల్లా జరుగుమల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేసే ప్రతి అడుగు, చేసే ప్రతి ఆలోచన ఈ రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమేనని 70 పదుల వయసులో కూడా 20 ఏళ్ల యువకుడిలా పని చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ దెబ్బతిని ఆర్థిక వ్యవస్థకి గండి పడిందని, ఆర్థిక గండిని పూడుస్తూ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ చంద్రబాబు కష్టపడి పని చేస్తున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తూ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నారన్నారు. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూ మరోవైపు కంపెనీలను,నూతన పెట్టుబడులను తీసుకొచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు.

ప్రజా రాజధాని అమరావతి జాతి తలరాతలు మార్చే పోలవరాన్ని నిర్మిస్తూ నవ శకానికి దారులు వేస్తున్నారన్నారు.

సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన దీపం పథకం, తల్లికి వందనం, లాంటి పథకాలను ఇప్పటికే అమలు చేశారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 80 శాతం చేశారని వచ్చే ఆగస్టు మాసంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ రైతులకు అందించనున్నారు అని తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో విధ్వంసం వినాశనం తప్ప ప్రజలకు పనికి వచ్చే ఒక పని చేయలేదన్నారు. జగన్ అంటే విధ్వంసం వినాశనం చంద్రబాబు అంటే అభివృద్ధి సంక్షేమం అని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

## 8వ వార్డులో ఇంటింటికీ టీడీపీ ప్రభుత్వం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూలై 3)

మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 8వ వార్డు విశ్వనాథపురంలో ఇంటింటికి తిరిగి టీడీపీ ప్రభుత్వం యొక్క సుపరిపాలన గురించి నాయకులు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి, యూనిట్ ఇంచార్జి ఎస్ ఎం బాషా, టీడీపీ నాయకులు ముల్లా జిలాని బాషా, బూత్ కన్వీనర్ అహమ్మద్ బాషా, ముల్లా ఖాదర్ వలి, ఈసంపల్లి సాలెహా, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను నిబంధన అనుసరించి పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 3)

పిజిఆర్ఎస్ అర్జీలను నిబంధన అనుసరించి పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం సి జి ఓ చిన్నారావు అమరావతి నుంచి గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా పిజిఆర్ఎస్ పై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. పిజి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 3,046 మంది అర్జీదారుల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టామన్నారు. ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ గాకుండా దివ్యాంగులు, ఎస్టీలకు న్యాయం చేయాలనే దృక్పథంతో ప్రతి నెల నాలుగో శుక్రవారం ప్రత్యేక పి జి ఆర్ ఎస్ నిర్వహిస్తున్నామన్నారు. అర్జీదారులు ఇబ్బందులు పడకుండా ప్రతివారం ఉచితంగా వారికి కడుపునిండా భోజనం పెడుతున్నామన్నారు. ప్రతిరోజు అర్జీలు స్వీకరించడానికి కలెక్టరేట్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని, అర్జీల పరిష్కారంపై పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. పి జి ఆర్ ఎస్ సమర్థంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, క్షేత్రస్థాయిలోని అధికారులు లోపాలు సవరించుకోవాలని ఆదేశించారు. అధికారులు మీ పద్ధతి మార్చుకొని పనిచేయాలన్నారు. అధికారులు చురుగ్గా పనిచేస్తే గ్రామాలు, మండలాల్లో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. మీ చేతకానితనం, పనితీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు రానివద్దన్నారు. మండల, క్షేత్ర స్థాయి అధికారుల పని తీరు సరిగాలేదని సీఎంఓ సిజిఓ చిన్నారావు అన్నారు. పి జి ఆర్ ఎస్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడండి, సమస్యను క్షుణ్ణంగా తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. తదుపరి అర్జీదారులతో అధికారులు స్వయంగా మాట్లాడాలని ఆయన ఆదేశించారు. మార్టూరు మండలంలో 431 అర్జీలు రాగా, 86 మంది నుంచి అభిప్రాయ సేకరణ చేశామన్నారు. ఆ మండలంలో 56% సరిగా స్పందించడం లేదని అధికారులపై ఫిర్యాదు చేశారని తెలిపారు. ముఖ్యంగా రెవిన్యూలో సర్వేయర్ల పనితీరు సరిగా లేదని, వారంతా పద్ధతి మార్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, పిజిఆర్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలి

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 3)

పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. పక్కా గృహ నిర్మాణాల లక్ష్యాలపై గృహ నిర్మాణ శాఖ డీఈలు, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో గురువారం ఆయన కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణాలలో పురోగతి లేకపోతే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గృహ నిర్మాణాలలో పురోగతి కనిపించాలని, ప్రస్తుతం లెంటిల్ దశలో ఉన్నవి స్లాబ్ దశకు, స్లాబ్ వేసినవి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు 8,299 పక్క గృహాల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. అందులో ఇప్పటివరకు 3,687 గృహాలు పూర్తిచేసిన విషయాలను అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగిలిన వాటిని ఎందుకు పూర్తి చేయలేదని మండల స్థాయి అధికారులను నిలదీశారు. మండలాల వారి నిర్దేశిత లక్ష్యాల పురోగతిపై ఆయన సమీక్షించారు. అధికారులు లక్ష్యాలను పూర్తి చేయకపోవుటకు గల కారణాలపై ఆరా తీశారు. అధికారులకు చార్జి మెమోలు ఇచ్చినప్పటికీ వారి పనితీరు లో ఎటువంటి మార్పు లేదని ఆయన అసహనం వ్యక్తపరిచారు. గృహ నిర్మాణ శాఖలకు సంబంధించి రాష్ట్రస్థాయిలో 17వ స్థానంలో ఉన్న జిల్లాను 23వ స్థానానికి దిగజార్చారని ఆయన మండిపడ్డారు. నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి గృహ నిర్మాణ శాఖ అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మండల ఈఇ లు, డి ఈ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేస్తున్నా....
# బురద చల్లుతున్నారు...!



**ఐదేళ్లలో జగన్ ఒక్క మంచి పని కూడా చేయలేదు**

**రూ.1000 పెన్షన్ పెంపుకే జగన్‌కు ఐదేళ్లు పట్టింది**

**సొంత పార్టీ కార్యకర్త కారు కిందపడి చనిపోయనా బాధ్యత లేదు**

**అలాంటి జగన్ కు రాష్ట్ర ప్రజల పై బాధ్యత ఎలా ఉంటుంది**

**సుపరిపాలన తొలి అడుగులో మంత్రి గొట్టిపాటి రవి కుమార్**







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 3)**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే మేనిఫెస్టోలో పేర్కొన్న అనేక హామీలను అమలు చేసిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సరే.. ప్రజా సంక్షేమం కోసం ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే మరో వైపు వైసీపీ నేతలు అబద్ధాలు, అసత్య ప్రచారాలతో కూటమి ప్రభుత్వం పై బురద జల్లుతున్నారని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మార్కాపురం నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి పాల్గొన్నారు.

ఏలూరు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు గత 15 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని కూడా చేయలేదని విమర్శించారు. పేదలకు ఇచ్చే సామాజిక భద్రతా పెన్షన్ ను వెయ్యి పెంచడానికే జగన్ కు ఐదేళ్లు పట్టిందని... రాష్ట్ర ప్రజలపై ఆయనకు ఉన్న ప్రేమకు ఇంతకంటే నిదర్శనమేమి కావాలని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. రోడ్డుపై వెళ్తుంటే ఏదైనా ప్రమాదం జరిగితే... ఎవరైనా ఆగి బాధితులకు సహాయం చేస్తారన్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం సొంత పార్టీ కార్యకర్త... తన కారు కింద పడి నలిగి పోయినా.... బాధ్యత లేకుండా క్షతగాత్రుడిని రోడ్డు పక్కన పడేసి, అతని మరణానికి కారణమయ్యాడని ఆరోపించారు. అటువంటి జగన్మోహన్ రెడ్డికి ఇక రాష్ట్ర ప్రజలపై బాధ్యత ఎలా ఉంటుందని ప్రశ్నించారు.

**ఒకే ఒక్క సంతకంతో....**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో సంక్షేమానికి నూతన అధ్యాయం మొదలయ్యిందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం ఒకే ఒక సంతకం పెట్టి... రూ.3 వేల పెన్షన్ ను నాలుగు వేలకు పెంచారని తెలిపారు. దివ్యాంగులకు రూ.10,000, శాశ్వతంగా మంచానికే పరిమితమైన రోగులకు నెలకు రూ.15,000 అందిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 64 లక్షల పెన్షనర్ల కోసం ఏడాదికి రూ.34,000 కోట్ల ఖర్చు చేస్తున్నామన్నారు. అదే విధంగా 67 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పేరుతో వారి బంగారు భవిష్యత్ కోసం తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు గొట్టిపాటి వివరించారు. అర్హులైన మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామన్నారు. అదే విధంగా లోకేష్ పాదయాత్ర సందర్భంగా యువతకు ఇచ్చిన మాట కోసం త్వరలోనే 16,300 టీచర్ పోస్టులను భర్తీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని కూడా ప్రారంభిస్తున్నామని ఆయన చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు... రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.14,000 కలిపి అందిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇంత అభివృద్ధి జరుగుతున్నా..., సంక్షేమ పథకాలు అమలవుతున్నా... వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రజలు కూడా వీటిని గమనించాలని మంత్రి గొట్టిపాటి కోరారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మార్కాపురం మున్సిపాలిటీకి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ తరుపున కేటాయించిన రెండు చెత్త తరలించే ట్రాక్టర్లను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల, పట్టణ టీడీపీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణ బాబు, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, పొదిలి ప్రతిపాది ఏఎంసి ఛైర్మన్ సయ్యద్ ఇమాంసా, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ శివాలయం కమిటీ అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు ఏ అంజిరెడ్డి, తానికొండ వెంకట్రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, స్థానిక నాయకులు పొడుగు వెంకటరెడ్డి, సిహెచ్ శ్రీను, సుబ్బారెడ్డి, కోటేశ్వరరావు, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# నిబంధనలు గాలికి నిబంధనలను
# తుంగలో తొక్కి రోడ్డు నిర్మాణం పనులు

**సిపిఎం జిల్లా నాయకులు పి వి శేషయ్య ఆరోపణ**

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 3)**

ఎన్ హెచ్ 565 కనిగిరి బైపాస్ నిర్మాణం సందర్భంగా నిబంధనలను తుంగలో తొక్కి రోడ్డు నిర్మాణం పనులు చేస్తున్నారని సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య అన్నారు. కనిగిరి పెద్ద చెరువు వద్ద కంభం రోడ్డులో అండర్ పాస్ నిర్మాణం చేపట్టవలసి ఉండగా, హైవే కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా, ప్రమాదాలకు నిలయంగా అండర్పాస్ లేకుండా రోడ్డు నిర్మాణం చేశారన్నారు. దీనిపై ఆర్ అండ్ బి అధికారులు నేషనల్ హైవే అధికారులకు, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ (ఆర్అండ్‌బి విజయవాడ), ఎస్ ఇ లకు సుమారు రెండు నెలల క్రితం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.అలానే వాహనదారులు హైవే మీదకు వెళ్లేందుకు రెండు వైపులా అవసరమైన సర్వీస్ రోడ్ల నిర్మాణం కూడా చేపట్టలేదన్నారు. ఒకరకంగా చెప్పాలంటే ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్ పని ఉందన్నారు. ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ అంశాలు గాలికి వదిలి వేశారన్నారు. దీనిపై ఉన్నత స్థాయి



అధికారులు వెంటనే ప్రత్యక్షంగా పరిశీలన చేసి, జరిగిన తప్పిదాలను యుద్ధ ప్రాతిపదికన సరి చేయాలన్నారు.

గడువు లోపల జరగని ఓవీ రోడ్డు విస్తరణ పనులు..

**వెనక్కి మళ్ళిన నిధులు..**

ఓ వీ రోడ్డు విస్తరణకై ఎన్డిబి ప్రాజెక్టు వారు 2023 లోపల పనులు పూర్తి చేయాలన్న షరతుపై 2021లో నిధులు కేటాయించారు. గత సంవత్సరం జూన్ వరకు కాంట్రాక్టర్లకు పాత బకాయిలు పూర్తిగా చెల్లించడం జరిగింది. అయినా తిరిగి రోడ్డు విస్తరణ పనులు ఒక్క అడుగు కూడా ముందుకు సాగకపోవడంతో, కనిగిరి నుండి హెచ్ఎం పాడు వరకు రోడ్డు విస్తరణకు అవసరమైన నిధులు మినహాయించి మిగిలిన అమౌంట్ను ఎన్ డి బి వెనక్కి తీసుకోవడం జరిగింది.

అనగా హెచ్ఎం పాడ్ నుండి వేములపాడు వరకు విస్తరణ పనులు పూర్తిగా ఆగిపోయినట్లే. తొలుత జేఎంసి కన్స్ట్రక్షన్ వారు నిర్మాణ పనులు చేపట్టగా ఇప్పుడు వారి నుండి పిడిఆర్ కన్స్ట్రక్షన్ వారు సబ్ లీజుకు తీసుకోవడం జరిగింది. మరి హెచ్ఎం పాడు వరకు రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యేది ఎన్నడు? వేములపాడు వరకు అవసరమైన నిధులను తిరిగి మరల వెనక్కి తెచ్చేది ఎన్నడు? అభివృద్ధి మాటున జరుగుతున్న ఈ తతంగం అర్థం కాక జనం బుర్రలు గోక్కుంటున్నారని సిపిఎం జిల్లా నాయకులు పీవీ శేషయ్య అన్నారు.

## టూ వీలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు అవసరమైన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తాం

**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 3)**







టూ వీలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు అవసరమైన పూర్తి సహాయ, సహకారాలు ఎల్లవేళల అందిస్తానని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అన్నారు.వరల్డ్ మెకానిక్ డే ను పురస్కరించుకొని ఒంగోలు టూవీలర్ వర్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినీ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన మెకానిక్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను టూ వీలర్స్ సభ్యులతో కలసి ఆయన కట్ చేశారు,అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో ఉండే మెకానిక్ సోదరులు ఐక్యతతో పని చేసుకుంటూ ముందుకు నడవాలని సూచించారు,పేద టూ వీలర్ మెకానిక్ సభ్యులకు రెండు సెంట్లు ఇళ్ల స్థలం కేటాయించి హౌసింగ్ ద్వారా ఇల్లు నిర్మించి ఇష్టం అని అన్నారు,ఒంగోలు పట్టణంలో అసోసియేషన్ కార్యాలయం కోసం స్థలాన్ని కేటాయిస్తాం అని హామీ ఇచ్చారు. రాష్ట్ర టూ వీలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దాయనేని ధర్మ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టూ వీలర్స్ మెకానిక్ లను అసంఘటిత కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మోటార్ మెకానిక్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి మెకానిక్ సోదరులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టూ వీలర్స్ మెకానిక్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల బైక్ ర్యాలీని ప్రారంభించారు. మినీ స్టేడియం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ బైపాస్ రోడ్డులోని అసోసియేషన్ కార్యాలయం వరకు సాగింది.

## 15వ డివిజన్‌లో సుపరి పరిపాలనలో తొలి అడుగు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)**

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు 15వ డివిజన్‌లో "సుపరి పరిపాలనలో తొలి అడుగు"లో భాగంగా రెండో రోజు ఇంటింటికి వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ పాల్లూరి వెంకటేశ్వరరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గడ్డం ఆదినారాయణ, డివిజన్, కన్వీనర్ పోగుల శివ, బూత్ ఇంచార్జి లక్కవరపు అరుణ, బూత్ ఇంచార్జ్ మువ్వల పోతురాజు, బూత్ ఇంచార్జ్ గడ్డం మహేష్, బూత్ ఇంచార్జ్ మల్లికార్జునరావు, ఐ టీడీపీ సభ్యులు జగదీష్, 166 బూత్ కన్వీనర్ పూర్ణ చంద్రరావు, 168 బూత్ కన్వీనర్ సిద్దిక్, శ్రీనివాస నాయక్, సూతరం గోపి ,యాలటూరి రవి, యాలటూరి వేణు, సుహాసిని, వార్డు అబ్జర్వర్ కాశీరావు, అబ్జర్వర్ నిడమానూరి పావని, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కమ్మ భవన్ నిర్మాణానికి విరాళం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 3)

ఒంగోలు నగరంలోని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యాలయంలో తిరుపతి కమ్మ సంఘం వారు కలిశారు. కమ్మవారి అభ్యుదయ సంక్షేమ సంఘం తిరుపతి వారు తిరుపతిలో నిర్మిస్తున్న అంతర్జాతీయ కమ్మ భవన్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ 12 లక్షల వెయ్యి నూట పదహారు రూపాయలు ప్రకటించారు. ఈ రోజు మొదటి విడతగా 6లక్షల రూపాయలను అందించారు. ఈ సందర్భంగా తిరుపతి కమ్మవారి సంఘం అధ్యక్షుడు పులిపాటి పురందర్ నాయుడు, వారి బృందాన్ని మర్యాదపూర్వకంగా సన్మానించారు.

# మహాసభలకు నిధి వసూలు కార్యక్రమం చేపట్టిన సీపీఐ నాయకులు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 3)

ఈ నెల 28న రాష్ట్ర మహాసభలు ఒంగోలులో జరుగుతున్న సందర్భంగా గురువారం యర్రగొండపాలెం పట్టణంలో నిధి వసూల్ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెవివి ప్రసాద్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్, కెవి కృష్ణ గౌడ్, సీపీఐ యర్రగొండపాలెం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ సీనియర్ నాయకులు టీసీఎచ్ చెన్నయ్య, యర్రగొండపాలెం మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు సీపీఐ యర్రగొండపాలెం మండల సహాయ కార్యదర్శి నక్కా తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెవివి ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో భారత దేశంలో ప్రస్తుతమున్న రాజకీయ నేపథ్యంలో బూర్జువా పార్టీలకు ప్రత్యామ్నాయంగా వామపక్ష పార్టీలు ఐక్య సంఘటనను ఏర్పాటు తదితర అంశాలను చర్చించి మహాసభలో తీర్మానించడం జరుగుతుందని, భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.

# 218 బూత్‌లో సుపరిపాలనలో తొలి అడుగు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 3)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అదేశాల మేరకు పొదిలి 218 బూత్ నందు సూపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ రసూల్ మహమ్మద్, బూత్ కన్వీనర్ అంకిత మోహనరావు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేది

## ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 3)

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 గత 75 సంవత్సరాలుగా విద్యుత్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఏపీసీపీడీసీఎల్ 1104 యూనిట్ అధ్యక్షులు రాచగర్ల సంజీవరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ప్లాటినం జూబ్లీ వేడుకలు గురువారం కందుకూరు డివిజన్ పరిధిలోని కొండెపి సెక్షన్ లో 1104 యూనిట్ అధ్యక్షులు రాచగర్ల సంజీవరావు, కందుకూరు డివిజన్ కార్యదర్శులు డి మనోహార్, కొండపి సెక్షన్ సభ్యులు ఆధ్వర్యంలో ప్లాటినం జూబ్లీ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. 1104 ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కొండపి బస్టాండ్ నుండి కొండపి మండల విద్యుత్ కార్యాలయం వరకు డివిజన్ 1104 యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో మోటర్ సైకిల్ ర్యాలీ విజయవంతంగా నిర్వహించి తదుపరి మండల విద్యుత్ కార్యాలయం వద్ద ప్లాటినం జూబ్లీ ఉత్సవాల సభ ప్రారంభం సందర్భంగా డిస్కం అధ్యక్షులు రాచగర్లసంజీవరావు చేతుల మీదగా జెండా ఆవిష్కరణ గావించి కార్యదర్శి నందిగామ శర్మ చేతుల మీదగా శిలాఫలకం ఆవిష్కరించారు. నిర్వాహకులకు ముఖ్య అతిథులు అయినటువంటి కందుకూరు డివిజన్ సింగరాయకొండ యుగంధర్ 1104 కార్మిక యూనియన్ సోదరులను అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా మన విద్యుత్ సరఫరా సేవ సేవాభావంతో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి సంస్థ ను లాభాల బాటలో నడిపించాలని మీకు ఏ అవసరం ఉన్నా కూడా నేను కార్మికుల కు అండగా ఉంటానని తెలియజేసినారు. మరో ముఖ్య అతిథి అయిన శర్మ మాట్లాడుతూ కార్మికుల పక్షపాతి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కొనియాడారు. డిస్కమ్ అధ్యక్షుడు రాచగర్ల సంజీవరావు మాట్లాడుతూ 1104 యూనియన్ ఏ కులానికి, గాని ఏ మతానికి, గాని ఏ రాజకీయ పార్టీకి గాని అనుబంధం కాకుండా కార్మికుల చే ఏర్పాటు చేయబడి ఎందరో విద్యుత్ కార్మికుల కుటుంబాల కు వెలుగును నింపు తున్నా యూనియన్ 1104 నిరంతర కార్మికుల సమస్యలపైనే పోరాడుతుందని క్యాజువ లేబర్స్, కాంట్రాక్ట్ లేబర్, షిఫ్ట్ ఆపరేటర్ ను రెగ్యులర్ చేయించిన ఘనత 1104 కే దక్కుతుందని తెలియజేసినారు 1950లో విజయవాడలో 1104 యూనియన్ ప్రారంభమైందన్నారు. యూనియన్ ఏర్పాటై 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ ఏడాది ఫిబ్రవరి 12వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. నవంబర్ లో రాష్ట్రస్థాయి వేడుకను నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. విద్యుత్ శాఖలో ప్రమాదాల్లో మరిణించిన కార్మికుల కుటుంబాల్లోని వారికి కారుణ్య నియామకాలు కల్పించడంలో యూనియన్ ఎంతో కృషి చేసిందన్నారు. 1104 జిల్లా అధ్యక్షుడు సీహెచ్ హరికృష్ణ మాట్లాడుతూ, కార్మికులకు మెడికల్ స్కీమ్ అమలులో ఉన్న ఇబ్బందులను తొలగించాలన్నారు. కార్మికులు ఎంతో ఉత్సాహంగా ప్లాటినం జూబ్లీ వేడుకల్లో వేడుకల్లో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్కం కార్యదర్శి నందిగామ శర్మ, ప్రాంతీయ అధ్యక్షులు హరికృష్ణ, విశిష్ట అతిథులుగా ఏపీఎస్పీడీసీఎల్ ప్రకాశం జిల్లా కందుకూరు డివిజన్ సింగరాయకొండ సబ్ డివిజన్ యుగంధర్ ఇతర 1104 రాష్ట్ర స్థాయి నాయకత్వం అయినటువంటి జాన్సన్, జయకర్, ప్రాంతీయ నాయకులు ప్రతాప్, సురేష్, మల్లికార్జున్ , మనీష్, రవికాంత్, నరసింహారావు, వహాబ్, వి రవిశంకర్, కాంతారావు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కనకదుర్గమ్మను దర్శించుకున్న రాష్ట మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 3)

విజయవాడ ఇంద్ర కీలాద్రి దుర్గ మల్లీశ్వర స్వామి వారి ఆలయంలో వెంచేసి వున్న కనకదుర్గ అమ్మవారిని మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అర్చకులతో కలసి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, వేద ఆశీస్సులతో పాటు అమ్మవారి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం, శేష వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు ఆలయ నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష ఒక వెయ్యి రూపాయలు నగదు విరాళం ఆలయ కార్యనిర్వాహక అధికారికి అందించారు.



# ఉర్దూ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈవో

(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 4)

స్థానిక అర్బన్ కాలనీ ఉర్దూ మోడల్ పాఠశాలను గురువారం ఎంఈఓ-1 అబ్దుల్ సత్తార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రార్ధన నిర్వహణ, విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యాలను,పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీపై ఆరా తీశారు. పాఠశాల సమగ్ర అభివృద్ధిపై ఉపాధ్యాయులతో చర్చించారు. కార్యక్రమంలో సిఆర్పి. మురళీమోహన్, ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్కాపురం అభివృద్ధిపై స్పష్టమైన వైఖరి వెల్లడించాలి

### సమస్యల నిలయంగా పశ్చిమ ప్రకాశం
### ఈ ప్రాంతం పై జాలి వద్దు అభివృద్ధి కావాలి
### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 3)**



వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశంలో దశాబ్దాల కాలం నుండి అనేక సమస్యలు వెంటాడుతున్నాయని,ఈ ప్రాంత ప్రజలను ప్రభుత్వాలు కేవలం రాజకీయాల కోసమే వాడుకుంటున్నారే! తప్ప వారి అభివృద్ధికి ఏ మాత్రం తోడ్పాటు అందించడం లేదని, దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్కాపురం పర్యటన నేపథ్యంలో ఈ ప్రాంత అభివృద్ధి పై స్పష్టమైన వైఖరి తెలపాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు,మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి సయ్యద్ జావీద్ అన్వర్ గురువారం న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతూ మార్కాపురం అలుగు రోడ్డు నుండి ఒంగోలు కు వెళ్ళు వై జంక్షన్ రహదారి,తర్లుపాడు కు వెళ్ళు రోడ్లు పూర్తిగా గుంతల మయం అయి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా,అధికారులు, నాయకులు రోడ్డు వేసిన పాపాన పోలేదని తెలిపారు..ఈ రోడ్ల పై మీరు ప్రయాణిస్తే ఆ రోడ్లు వేయడానికి మోక్షం అయినా కలుగుతుందని తెలిపారు..మార్కాపురం నుంచి జిల్లా కేంద్రమైన ఒంగోలుకు వెళ్లాలంటే వంద కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వస్తుందని తెలిపారు..ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం కేంద్రం గా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతయినా ఉందని తెలిపారు.ప్రముఖ పుణ్య క్షేత్రము శ్రీశైలం వెళ్ళుటకు మార్కాపురం నుండి రైల్వే కనెక్టివిటీ ట్రాక్,ప్రయాణికుల సౌకర్యార్థం మార్కాపురం రైల్వే స్టేషన్ ను స్మార్ట్ రైల్వే స్టేషను గా గుర్తించి నిధులు విడుదల చేయాలనీ కోరారు.దొనకొండ యందు విమానాశ్రయం ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజలకు ప్రయాణాలు సులభతరం అవుతాయని తెలిపారు.పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల వాంఛ వెలుగొండ ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేసే విధంగా చొరవ చూపి నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని విడుదల చేయాలన్నారు..మార్కాపురం పట్టణం లో త్రాగు నీటి సమస్య పై శాశ్వత పరిష్కారం కొరకు మార్కాపురం చెరువు ను ప్రత్యేక నిధులతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ గా మార్చాలని పేర్కొన్నారు..వైద్య పరంగా వెనుక పడిన పశ్చిమ ప్రకాశం కొరకు మార్కాపురం కేంద్రంగా ఉన్న మెడికల్ కాలేజీని తక్షణమే!పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలన్నారు..విద్య పరంగా మార్కాపురం కేంద్రంగా ప్రభుత్వ కళాశాల, సమస్య తీరుతుందని తెలిపారు.లక్ష జనాభా గల మార్కాపురం లోని మున్సిపాలిటీ నీ ఫస్ట్ గ్రేడ్ మున్సిపాలిటీ గా అప్ గ్రేడ్ చెయ్యాలని కోరారు..చెరువు కట్ట పై రోడ్లను వెడల్పు చేసి డివైడర్ల ను సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చెయ్యాలని కోరారు..ఈ సమస్యలన్ని పరిష్కారం పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టమైన వైఖరి వెల్లడించి పశ్చిమ ప్రకాశం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సయ్యద్ జావీద్ అన్వర్ డిమాండ్ చేశారు.

# కరేడు రైతుల మీద కేసులు పెట్టడం దుర్మార్గం

### వైసీపీ రైతులకు మద్దతుగా మీడియా సమావేశం నిర్వహించడం ఆహ్వానించదగ్గ పరిణామం
### వైసీపీ నాయకులు రైతులు భూములు ఇవ్వం అన్న నినాదానికి మద్దతు ఇవ్వాలి



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూలై 3)**

కూటమి ప్రభుత్వం కేసులతో వేధించే వాళ్లను పరామర్శిస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేసులు పెట్టిన మా రైతులందరిని పరామర్శించి విశ్వేశ్వర్‌రెడ్డికి నాకు సంబంధం లేదు. అలాగే భూములు ఇవ్వం అన్న నినాదంతో ముందుకు వెళుతున్న రైతులకు అండగా ఉంటాం అన్న భరోసా ఇవ్వవలసిందిగా రైతుల తరపున కోరుతున్నామన్నారు. అరెస్టు చేసిన వాళ్లలో మొత్తం వైఎస్ఆర్సిపి వాళ్లే ఉన్నారని, వైఎస్ఆర్సిపి మాట్లాడమంటే ఉద్యమం చేస్తున్న రైతులను పార్టీలు వారిగా విభజించడం అనుకోవాలి. అలాంటి విధానం రైతు ఉద్యమాన్ని బలహీనపరుస్తుంది అని చెప్పదలుచుకున్నామన్నారు. రైతులందరూ కూడా "భూములు ఇవ్వం" అన్న నినాదానికి కట్టుబడి ఉన్న అన్ని పార్టీలను కలుపుకుపోతూ మీకు వ్యతిరేకంగా కుట్ర చేస్తున్న పార్టీల మీద నిర్మొహమాటంగా యుద్ధం చేయాల్సిన అవసరం ఉందని అమ్ ఆద్మీ పార్టీ పిలుపునిస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ కందుకూరు అసెంబ్లీ కన్వీనర్ నేతి మహేశ్వరరావు తెలియజేశారు.

# సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తున్న పార్టీ నాయకులు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 3)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం రెండో రోజు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు గ్రామము మరియు పట్టణంలో ఇంటింటికి వెళ్లి మీకు ప్రభుత్వ



పథకాలు అందుతున్నాయా మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయ అని తెలుసుకున్నారు .ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రానికి ఏం చేశారు అనే విషయాలను, భవిష్యత్తులో ఏమేమి చేస్తారో కూడా వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంగా ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేసిందన్నారు.గత వైసిపి హయంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందన్నారు. సంక్షేమంలో సైతం దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా పింఛన్లు ఇస్తున్నామని సూపర్ 6 హామీలలో భాగంగా...తల్లికి వందనం దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాము. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు నగదు చేస్తామన్నారు. అదేవిధంగా కందుకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజలకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండలపార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్‌ఛార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.





# రామచంద్ర యాదవ్‌కు ధన్యవాదాలు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 3)**

కరేడు రైతులు 39 మంది పై పోలీసు వారు పెట్టిన అక్రమ కేసు పై భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ హైకోర్టు నందు న్యాయపోరాటం చేస్తున్న సందర్భంగా రామచంద్ర యాదవ్‌కి 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు. తమ భూములను రక్షించుకోవాలనే ఆలోచనతో ఉద్యమం చేపడితే ప్రభుత్వం పోలీసు వారిని అడ్డుపెట్టుకొని రైతులపై కేసు నమోదు చేయటాన్ని రామచంద్ర యాదవ్ తీవ్ర అన్యాయం అని భావించి హైకోర్టు నందు న్యాయపోరాటం చేస్తున్న సందర్భంగా ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. శ్రీనివాసులు ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా గ్రామ ప్రజలకు రైతులకు న్యాయం జరిగే వరకూ రామచంద్ర యాదవ్ ప్రజల పక్షం నిలబడతానని ప్రకటించినందున శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు కన్నతల్లి తరువాత ప్రేమించేటు భూమి గ్రామం మాత్రమేనని అలాంటి వాటిని బలవంతంగా ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టాలని చూస్తే ప్రజలు ఎలా మౌనంగా ఉంటారని ప్రశ్నించారు. శాంతియుతంగా ఉద్యమం చేపట్టిన రైతులపై కేసులు పెట్టటం ఏమిటి అని ప్రశ్నించారు. త్వరలో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం గాని దిగిరాకపోతే ఉద్యమాన్ని చేస్తామని శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

# నేడు పైరెడ్డిపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 3)
శుక్రవారం సాయంత్రం 3:30 గంటలకు ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం లోని పైరెడ్డిపాలెం గ్రామంలో జరిగే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య పాల్గొననున్నారు. కావున మండలంలోని తెలుగుదేశంపార్టీ అన్ని గ్రామాల కమిటీ సభ్యులు, కార్యకర్తలు, నాయుకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అనుములు సాంబశివరావు కోరారు.

# తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 3)
మండల కేంద్రమైన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ కొండా బత్తిన మాధవరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాబోయేది వర్షాకాలం కాబట్టి గ్రామాలలో కాలవలో పూడికతీతలు మరియు పరిసరాలు శుభ్రంగా ఉంచాలని తెలిపారు. వ్యవసాయ అధికారి రాము మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందరూ వినియోగించుకోవాలని అలాగే అన్నదాత సుఖీభవ సంబంధించి రానివాళ్లు వివరాల నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. అలాగే పచ్చిరొట్ట విత్తనములు కావలసిన వాళ్లు రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి సుజాత, ఆయా శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.






# విలీనం పేరుతో పేదలకు విద్యను దూరం చేస్తున్న పాలకులు

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 3)
పాఠశాలల విలీన కార్యక్రమం పేద విద్యార్థుల చదువులకు ఫుల్ స్టాప్ పెట్టే విధంగా ఉందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ఆరోపించారు. మండలంలో చిన్న ముప్పలపాడు మరియు మంగంపల్లి గ్రామాలలో ర్యాలీ పాఠశాలల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ముప్పలపాడు దళితవాడ నుండి ఒకటి నుండి మూడు తరగతుల వరకు ముప్పల్ల పాడు హైస్కూల్ విలీనం చేయడం వలన రెండు కిలోమీటర్ల పైన రోజువారి నడిచి పోవాల్సి వస్తుంది. 20 మీటర్ల లోతులో ఉన్న వాగును ఎక్కి, దిగి దాటి పోవాల్సి వస్తుందన్నారు. రోజు వారి స్కూలుకు పోయే పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీస ప్రమాణాలు పాటించకుండా గుడ్డిగా స్కూల్ వీలీన కార్యక్రమం చేపట్టారని






విమర్శించారు. మంగంపల్లి గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థిని, విద్యార్థులు రోజు వారి కోతులు బెడద, అడవి జంతువులు విషసర్పాల సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుందని చెరువుకట్ట పైన రెండు కిలోమీటర్లు పై వరకు స్కూలుకు నడుచుకోవడం రాను పోను ప్రతి రోజు నాలుగు కిలోమీటర్లు నడవడం మూడో తరగతి చదివే విద్యార్థి సాధ్యమా ప్రశ్నించారు. స్కూల్ బ్యాగులు మోయలేకనే ఇబ్బంది పడుతుంటే కిలోమీటర్ల కొద్ది నడిపిస్తూ చివరికి ఈ చదువులు మాకొద్దు అనిపించే విధంగా చేయడం కొరకు దళితులు బిడ్డలు చదువుకోకుండా పరోక్షంగా అడ్డుకునేటువంటి కార్యక్రమం తీసుకున్నారని, ఇది క్షమించడానికి నేరం అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులుగా చెప్పే ప్రభుత్వాలు నేటి విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేసి కార్పొరేట్ వ్యవస్థకు ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య వ్యవస్థను నాశనం చేయటానికి పూనుకోవడం తగదన్నారు. తల్లికి వందనం డబ్బులు ఇస్తూ ఉన్న పాఠశాలను విచ్చేయడం ద్వారా పరోక్షంగా ప్రవేట్ స్కూల్లో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారుల తోటి విచారణ జరిపి విలీనం నిలుపుదల చేస్తూ ఎక్కడకు స్కూల్లు అక్కడే యధావిధిగా తరగతులు నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంతారావు, మార్కు, దావీదు, అశోక్, జకరయ్య, ప్రభాకర్, బాలయ్య, పురుషోత్తం, గరటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలిఅడుగు

# పందలపాడు గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

### తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 3)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 4వ సారి ప్రమాణస్వీకారం చేసి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా "సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం" కందుకూరు మండలం , పందలపాడు గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కూనం లక్ష్మి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిందని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మోషే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంవత్సర కాలంలో చేసిన సంక్షేమ పథకాలు , అభివృద్ధి కార్యక్రమాల గురించి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. సంవత్సర కాలంలో భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ కార్యక్రమాలు నారా చంద్రబాబు నాయుడు చేసి చూపించాడని తల్లికి వందనం పథకం , మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం , ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపు , "అన్న క్యాంటీన్" ద్వారా పేద ప్రజలకు 5 రూపాయలకే కడుపునిండా భోజనం పెట్టడం వంటి కార్యక్రమాలు



చేయడంతో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం , 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రతి నెల వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో 1500 రూపాయలు జమ చేస్తామని ఎన్నికల హామీలలో భాగంగా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని మోషే గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కంజుల రామచంద్రారెడ్డి, గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ వర్ల నరేష్, కందుకూరు నియోజకవర్గం తెలుగుయువత ఉపాధ్యక్షులు వర్ల జోసఫ్ కిషోర్, గోచిపాతల బద్రి, వర్ల యాకోబు, గోచిపాతల అహరోను, వర్ల ఇస్సాకు, కందుకూరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవల పై ప్రజాభిప్రాయ సేకరణలో స్పందన, సంతృప్తి స్థాయి పెరిగేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి



## రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 3)
ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయ సేకరణలో స్పందన, సంతృప్తి స్థాయి పెరిగేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ తెలిపారు. రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. ప్రభుత్వ సేవలు సంతృప్తికర స్థాయిలో ప్రజలకు అందాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి చెప్పారు. వీటిపై ప్రజాభిప్రాయ సేకరణ పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం, అన్నా క్యాంటీన్ల నిర్వహణ, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఇంటి నుంచి చెత్తను తొలగించడం, గంజాయి మాదకద్రవ్యాల నిరోధం, డ్వాక్రా మహిళలకు జీవనోపాదులు కల్పించే అంశాలతో పాటు మహిళలపై వేధింపులు, దాడులు అరికట్టడం వంటి పలు అంశాలపై జిల్లాల వారీగా ఆయన సమీక్షించారు. ప్రభుత్వ సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విధుల పట్ల నిర్లిప్తంగా ఉండరాదని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంలో
# కదం తొక్కిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్





ఒంగోలు రైల్వే స్టేషన్‌లో పోలీస్, ఈగిల్ టీం, ఆర్పీఎఫ్, జీఆర్పీ అధికారులతో కలిసి విస్తృత తనిఖీలు

మత్తు పదార్థాలను ఎరగా వేసి యువత భవిష్యత్తుతో ఆడుకుంటే మాత్రం సహించేది లేదు

మాదక ద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించిన, సేవించినా కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 3)

క్షణికానందం కోసం నూరేళ్ల జీవితాన్ని పణంగా పెడుతూ, ఎంతో మంది యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి, తమ భవిష్యత్తును స్వయంగా నాశనం చేసుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యం, ప్రాణాలకు హాని కలిగించే గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిర్మూలించేందుకు, రైళ్లలో, పరిసర ప్రాంతాల్లో పోలీసులు, ఈగిల్ టీం, ఆర్పీఎఫ్ , జీఆర్పీ అధికారులు మరియు సిబ్బందితో కలిసి గురువారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆకస్మికంగా సంయుక్త తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విశాఖపట్నం టు కోల్లం ఎక్స్‌ప్రెస్ రైలులో కొంత దూరం ప్రయాణించి భోగిలను విస్తృత తనిఖీలు నిర్వహించారు. స్థానిక పోలీసులు, ఈగిల్ టీం, రైల్వే పోలీసులు, మాదకద్రవ్యాలు గుర్తించే పోలీస్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది కలిసి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ సర్వీస్ సెంటర్లు, బోగీలు, అనుమానాస్పదంగా కనిపించిన ప్రతి పార్సిల్‌ను అణువణువునా ముమ్మరంగా తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, ఐపీఎస్ గారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పోలీసులు, ఈగిల్ టీం, జీఆర్పీ మరియు ఆర్పీఎఫ్ పోలీసులు కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రకాశం జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తయారు చేయడమే తమ లక్ష్యమని, అందుకోసం పోలీసులు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. యువతపై మాదకద్రవ్యాల ప్రభావం లేకుండా ఉండేందుకు, ప్రతి కాలేజ్ మరియు పాఠశాలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. అలాగే మాదక ద్రవ్యాలు,గంజాయి నియంత్రణ దిశగా అలవాటు పడిన వారిని డి – అడిక్షన్ సెంటర్లో చేర్పించడం, సరఫరా చేస్తున్న వారిని గుర్తించడం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఇకపై ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, పార్సెల్ సర్వీస్ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. అక్రమ మాదకద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972, స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు లేదా పోలీసు వాట్సాప్ నంబరు 9121102266 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ కెవి రాఘవేంద్ర, మహిళా పియస్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, తాలూకా సీఐ విజయకృష్ణ, ట్రాఫిక్ సిఐ పాండురంగారావు, జిఆర్పి ఇన్స్పెక్టర్ మౌలా షరీఫ్, ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ కొండయ్య, ఈగల్ టీం, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాకు అన్ని రకాలుగా పథకాలు అందుతున్నాయి

## ఎమ్మెల్యే జనార్దన్ ముందు సంతోషం వ్యక్తం చేసిన ప్రజలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

మీ పాలన చాలా బాగుంది. అభివృద్ధి పనులు బాగా చేస్తున్నారు. మాకు అన్ని రకాల పథకాలు అందుతున్నాయి. చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరిస్తే చాలు అంటూ ఒంగోలు నగరంలోని 3,4 డివిజన్లకు చెందిన ప్రజలు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు కు తెలిపారు. సూపరీ పాలనలో తొలి అడుగులో భాగంగా ఎంఎల్ఏ దామచర్ల రెండవరోజు నగరంలోని మూడు, నాలుగు డివిజన్లలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. డివిజన్లలో ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కబేలా బజార్ లో నివసించే ప్రజలు తమకు సైడ్ డ్రెయిన్లు సరిగా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని చెప్పగా, స్పందించిన ఎం ఎల్ ఏ దామచర్ల మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులను పిలిచి ఎస్టిమెట్లు వేయాలని ఆదేశించారు. అక్కడ నుండి ఇస్లాం పేట మెయిన్ లోని పలు కాలనీల్లో దామచర్ల ఇంటింటికి తిరిగి ఏడాది సుపరిపాలన గురించి అడిగి తెలుసుకున్నారు. కొంతమంది ఇళ్ల వద్ద చిన్న బల్లలు వేసుకొని జీవనోపాధి పొందుతున్నామని, తమకు సాయం చేయాలని వేడుకున్నారు. స్పందించిన దామచర్ల డి జే ఆర్ ట్రస్ట్ ద్వారా తోపుడు బండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. కరుణా కాలనికి చెందిన విజయభారతి అనే మహిళ, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు తమ కాలానికి వస్తున్నారని తెలుసుకొని టీ అందించారు. ఇస్లాంపేటలోని లిటిల్ ఏంజిల్స్ హై స్కూల్ విద్యార్థులు దామచర్లకు చప్పట్లు కొడుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, టీడీపీ నగర నాయకులు, నగర కమిషనర్ కే. వెంకటేశ్వరరావు, డివిజన్ నాయకులు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.



# పశువుల దాణా పై వైద్యశాలలో విచారణ చేపట్టిన ఏడి పి వేణు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జులై 3)

మండల కేంద్రమైన మర్రిపూడిలోని పశువైద్యశాలలో బుధవారం దానా విషయంలో జరిగిన అక్రమాలపై పలు దిన పత్రికలో వచ్చిన వార్తలపై స్పందించిన పొదిలి సహాయ సంచాలకులు డాక్టర్ పి వేణు గురువారం విచారణ చేపట్టారు. ఆయా గ్రామాల రైతులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. పశుపోషకు లు వైద్య సిబ్బందికి ఎంత మంది, ఎంత నగదు చెల్లించారు తదితర విషయాలపై ఆరా తీశారు. విచారణ చేపట్టిన అనంతరం సిబ్బందిపై ఆయన మండిపడ్డారు. దాన ఇచ్చాకే నగదును తీసుకోవాలి కానీ ముందుగా రైతులు వద్ద ఎలాంటి డబ్బులు తీసుకోవద్ద నీ తమ సిబ్బంది ని హెచ్చరించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్న ముందుగా పశువైద్యాధికారిని సంప్రదించాలి అన్నారు. మలి విడతలో దాన వస్తుందని అప్పుడు పశుపోషకులు అందరికీ పంపిణీ చేస్తామన్నారు. వైద్యశాలలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి మంచాల మణి శేఖర్, రైతులు పాల్గొన్నారు.








On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com